క్లుప్తంగా

23 నుంచి సమ్మక్క, సారలమ్మ జాతర

దుమ్ముగూడెం : మండలంలోని కాటాయిగూడెం గ్రామంలో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు శ్రీ సమ్మక్క–సారాలమ్మ, నాగులమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు దేవరబాల కోడి మధుమతి(సంతోష్) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న జాతర ప్రారంభం, 24న వనదేవతలను, అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురావడం, 25న మొక్కులు భక్తులు చెల్లించుకునే కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కరకగూడెం: నేడు మండల వ్యాప్తంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు కరకగూడెం విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ సబ్ స్టేషన్ మర్మమతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. పట్టణం మొత్తం కరెంట్ లైన్లకు తగిలే చెట్లు కొట్టేందుకు, లైన్ల మరమ్మతులు చేసే క్రమంలో విద్యుత్ అంతరాయం కలుగనుందని, అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

బల్లలు, కుర్చీలు వితరణ

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు తిప్పారెడ్డి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుమారుడు శ్రీ విద్య విద్యాసంస్థల అధినేత విజయభాస్కర్ రెడ్డి పాఠశాలకు రూ.30 వేలతో బల్లలు, కుర్చీలు శుక్రవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విజయభాస్కర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, జాలె రామకృష్ణారెడ్డి, బండారు రవీందర్ రెడ్డి, రణబోతుల రామిరెడ్డి, ఎస్ఎంసీ కో ఆప్షన్ సభ్యుడు కమటం వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

చర్ల రూరల్: గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామాంజపురం, గన్నవరం కాలనీ, ఉప్పరిగూడెం, కొత్తూరు జీపీ పల్లి, లెనిన్ కాలనీ, దేవానగరం, దండుపేట కాలనీ, కుర్నపల్లి, పెద్దిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, సబ్బులు, పేస్టులు, పెన్నులు, గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. స్వచ్ఛంద సంస్థ మండల కో ఆర్డినేటర్ పున్నం ఆంజనేయులు, గోపి, రాజేష్ కన్నా, దూలయ్య, పాపారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డైరీలు ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను డీడీ మణెమ్మ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు బి.రాజు, కిషోర్ సింగ్, కృష్ణ, వెంకన్న, రవికుమార్, వెంకటరెడ్డి, బాలు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరణ

మణుగూరు రూరల్: మండలంలోని అశోక్‌నగర్ ప్రాంతంలోని రెడ్డి సంక్షేమ సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య నూతన సంవత్సరం క్యాలెండర్లను, డైరీని సమాఖ్య అధ్యక్షుడు నాసిరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. సమాఖ్య కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, కోశాధికారి గాయం అవినాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిరపు గణేష్‌రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మైత్రి వెంకటరెడ్డి, అశోక్‌రెడ్డి, మేరెడ్డి సురేందర్‌రెడ్డి, మౌనిక, రాఘవరెడ్డి, ఆదిరెడ్డి, కొండారెడ్డి, తనిమిద్ది కోటిరెడ్డి, దుగ్గంపూడి ఈశ్వర్‌రెడ్డి, శ్యామల, నరేందర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, రామిరెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

వంటమనిషి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తాత్కాలిక పద్ధతిలో వంటమనిషి(హెడ్‌కుక్) నియామకం కోసం మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 42 సంవత్సరాల వయస్సు ఉండి పదో తరగతి ఉత్తీర్ణత, నివాస సర్టిఫికెట్, ఆధార్‌కార్డు కూడిన రెండు సెట్ల జిరాక్స్‌లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో కూడిన బయోడేటా ఫామ్‌ను గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించాలని పేర్కొన్నారు. విద్యాలయంలో ఈ నెల 24 లోపు అందించాలని తెలిపారు.

వైద్యులు లేక.. రాలేక..

ఏజెన్సీ ప్రజలకు అందని వైద్యం

- డెంటిస్ట్‌లతోనే కాలం వెళ్లదీస్తున్న వైనం
- ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్న ఆదివాసీలు



చర్లలోని ప్రభుత్వాస్పత్రి

చర్ల రూరల్: ప్రభుత్వాలు మారుతున్నా చర్ల ఏజెన్సీ ప్రజల పాలిట వైద్యం శాపంగా మారుతూనే ఉంది. ఎంతో కాలంగా చర్ల ప్రభుత్వాస్పత్రిలో క్వాలిఫైడ్ వైద్యులు లేక ఏజెన్సీ ప్రజలు ఆర్ఎంపీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. మరికొందరు వైద్యం కోసం భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎంతో కాలంగా వైద్యశాలలో వైద్యులను నియమించాలని మొర పెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరవయ్యాడు.

ప్రాణాలంటే లెక్కలేదా?

చర్ల ప్రభుత్వాస్పత్రిలో క్వాలిఫైడ్ వైద్యులు లేక.. సమయానికి వైద్యం అందక గతేడాది పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఒక పక్క ప్రజల ప్రాణాలు పోతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం మాత్రం ఇప్పటివరకు ఎంబీబీఎస్ వైద్యులను నియమించకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. చర్లలో వైద్యులను నియమించాలని గతంలో పలు పార్టీల ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్షలు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో చర్ల ప్రభుత్వాస్పత్రికి వెళ్లాలంటేనే జనం భయపడుతున్నారు. ఇరవై నాలుగు గంటలు వైద్యం అందించాల్సిన వైద్యశాలలో ఇద్దరు దంత వైద్యులతోనే కాలం వెళ్లదీస్తున్న యంత్రాంగం ఏజెన్సీ ప్రాంతాల ప్రజల ఆరోగ్యంపై అలసత్వం వహిస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. మండలంలో సత్యనారాయణపురం, కొయ్యూరులో వైద్యశాలల్లో క్వాలిఫైడ్ డాక్టర్లు అందుబాటులో ఉండడంవల్ల కొంతమంది అక్కడికి వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. అయితే, మండల కేంద్రంలోని ప్రభుతాస్పత్రిలో క్వాలిఫైడ్ వైద్యులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

రక్తపరీక్షా కేంద్రం లేక ఇక్కట్లు

ఇరవై నాలుగు గంటల వైద్యం అందించే చర్ల ప్రభుత్వాస్పత్రిలో రక్తపరీక్షా కేంద్రం లేక ప్రజలు ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. రక్త పరీక్షలు అవసరమయ్యే వారిని మండలంలోని మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చేయించుకోవాలని వైద్యులు సూచిస్తారు. కానీ అంత దూరం వెళ్లలేక ఆస్పత్రికి వచ్చిన వారు ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కేంద్రాల నిర్వాహకులు అందిన కాడికి దోచుకుంటున్నారు.

ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి



చర్ల ప్రభుత్వాస్పత్రిలో క్వాలిఫైడ్ వైద్యులు లేక ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. వైద్యులను నియమించాలని ఎన్నోసార్లు ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్ల ప్రభుత్వాస్పత్రిలో ఎంబీబీఎస్ వైద్యులను నియమించాలి.

– కారం నరేష్, సీపీఎం నాయకుడు

రక్త పరీక్షా కేంద్రం ఏర్పాటుచేయాలి



చర్లలోని ఇరవై నాలుగు గంటల వైద్యశాలలో వైద్యులను నియమించడంతోపాటు రక్తపరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఆస్పత్రిలో రక్త పరీక్షా కేంద్రం లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే అదునుగా భావించిన రక్తపరీక్షా కేంద్రాల నిర్వాహకులు ప్రజలను దోపిడీ చేస్తున్నారు.

– బిట్రగుంట క్రాంతికుమార్, చర్ల

త్వరలోనే క్వాలిఫైడ్ వైద్యుడి నియామకం

చర్లకు సీమాంగ్ సెంటర్ మంజూరైనా మా ఆధీనంలోకి రాలేదు. అందువల్లే వైద్యులు, ఇతర సిబ్బంది నియామకం జరగలేదు. అప్పటి వరకు ప్రజలు ఇబ్బంది పడకుండా ఇద్దరు డెంటిస్ట్‌లను కేటాయించాం. త్వరలోనే చర్ల ఆస్పత్రిలో ఎంబీబీఎస్ వైద్యుడిని నియమించే ప్రయత్నం చేస్తున్నాం.

– డాక్టర్ జి.రవికుమార్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల ప్రధాన సమన్వయ అధికారి

అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గుమ్మడి గాంధీ

పినపాక: గ్రామాల్లో అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించి అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. శుక్రవారం పినపాక గ్రామంలోని రైతువేదికలో సన్నాహక సమావేశం నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వర్క్ డిమాండ్, మరుగుదొడ్లు, అంగన్వాడీల సమస్యలపై చర్చించారు. ప్రతీ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి సమస్యలపై చర్చించాలన్నారు. గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి మందులు అందించే విధంగా చూడాలని వైద్యశాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ శశి, వివిధ శాఖల అధికారులు, సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధం

దమ్మపేట: కార్మికులపై వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ, ఫిబ్రవరి 16 నుండి స్కీం కార్మికులు సమ్మెను ప్రారంభించనున్నారని, సీఐటీయూ నాయకులు పిట్టల అర్జున్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ కార్మికుల మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి, కార్మికులకు కనీస వేతనంగా రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి, ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, రాంప్రసాద్, జ్యోతి, ఈశ్వరమ్మ, ధనలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అర్జున్

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మణుగూరు రూరల్: మున్సిపాలిటి పరిధిలోని ఆదర్శనగర్ ఏరియాకు చెందిన తగరంపూడి వెంకటరమణ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం శుక్రవారం ఆర్థికసాయం చేశారు. ఈ మేరకు చిన్నారి తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు నాసిరెడ్డి విజయ్‌భాస్కర్ రెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సుంకిరెడ్డి వీరారెడ్డి, షోరూమ్ సిబ్బంది గుడ్ల రమేష్, మీసాల కోటేశ్వరి, సిరిమల్లె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ



బూర్గంపాడు: సమావేశంలో మాట్లాడుతున్న నాగభూషణశాస్త్రి



ములకలపల్లి: ఇంటింటికీ జెండాల పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

బూర్గంపాడు: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో బూర్గంపాడు, సారపాక, భద్రాచలం పరిసరాలలో 32వేల కుటుంబాలు శ్రీరామ స్పర్శ అక్షింతలు పంపిణీ చేశామని మండల ప్రముఖ్ నాగభూషణశాస్త్రి అన్నారు. శుక్రవారం సారపాకలోని సాకేతపురి ఆంజనేయస్వామి మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయోధ్యలో శ్రీ బాలరాముని ప్రతిష్ట సందర్భంగా 21వ తేదీనన ఆదివారం సాయంత్రం శ్రీరామ శోభాయాత్ర చేపట్టాలని, ఇందులో అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఓరుగంటి సురేష్‌కుమార్, రాజశేఖర్, సాయికిరణ్‌శర్మ, గోవర్ధన్, పిచ్చయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సందడి..

ములకలపల్లి: ఈనెల 22న బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇందులో భాగంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ఇప్పటికే ఇంటింటికి పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాస్త్రోక్తంగా పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించి, మేళతాళాల నడుమ వీధుల్లో తిరుగుతూ అంక్షితలను అందజేశారు. ములకలకలపల్లిలో ఇంటి గోడలు, ప్రహరీలు, కరెంటు స్థంభాలపై 'జై శ్రీరామ్' రాస్తూ, భక్తిభావాన్ని చాటుతున్నారు. స్థానిక కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటికి జెండాలు అందించేస్తున్నారు. ఈ మేరకు 21న మండలవ్యాప్తంగా శోభాయాత్ర నిర్వహించనున్నారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

మణుగూరు రూరల్ : ఖమ్మం–నల్లగొండ–వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రాఘవరెడ్డి శుక్రవారం తెలిపారు. అదేవిధంగా 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదుకు నేటి నుండి రెండు రోజుల పాటు స్పెషల్ కాంపెయినింగ్ డే నిర్వహిస్తున్నట్లు మణుగూరు తహసీల్దార్, ఏఆర్ఓ రాఘవరెడ్డి తెలిపారు. స్పెషల్ క్యాంపెయినింగ్‌లో భాగంగా కొత్త ఓటు హక్కు, చనిపోయిన వారి ఓటు తొలగింపు, ఫారం–8 ద్వారా సవరణలు, ఓటు బదిలీ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా కాంగ్రెస్ మండల నాయకులు గాండ్ల సురేష్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కోసం తహసీల్దార్ రాఘవరెడ్డికి దరఖాస్తును అందజేశారు. పార్టీ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పీరినాకి నవీన్, నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, పెండ్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తహసీల్దార్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 20, 21 రెండు రోజుల పాటు బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల దగ్గర అందుబాటులో ఉంటారని వారికి అందజేయాలన్నారు. ఫిబ్రవరి 2 వరకు స్వీకరించబడిన దరఖాస్తులు అన్నీ విచారణ చేసి 8న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ



కిట్ అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

భద్రాచలంఅర్బన్: మండలంలోని మారాయిగూడెం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయిన కారం రామకృష్ణ కుటుంబానికి శుక్రవారం రెడ్ క్రాస్ భద్రాచలం శాఖ తరపున నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు బి. వెంకటరెడ్డి, భూపతిరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అశ్వాపురం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలకేంద్రంలోని గౌతమీనగర్ కాలనీ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొనడంతో అశ్వాపురానికి చెందిన ప్రతాపరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రతాపరెడ్డిని ఆస్పత్రికి తరలించారు.

మొక్కలను సిద్ధం చేయాలి



మట్టిబ్యాగ్‌లను పరిశీలిస్తున్న రవి

అన్నపురెడ్డిపల్లి: వచ్చే హరితహారానికి నర్సరీలలోని మొక్కలను సిద్ధం చేయాలని అడిషనల్ డీఆర్‌డీఓ రవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని మర్రిగూడెం గ్రామంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో మట్టితో నింపిన బ్యాగ్‌లను పరిశీలించి, మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులకు పలు సూచనలు చేశారు. నర్సరీలలో మొక్కల పెంపకం వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రమీలా, అధికారులు, పంచాయతీ, ఉపాధిహామీ, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



ర్యాంపును పరిశీలిస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్

దుమ్ముగూడెం : మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఆర్డీఓ మాలోతు మంగీలాల్ హెచ్చరించారు. తూరుబాక ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా ఇసుక తోలకాలు జరుగుతున్నాయని ఫిర్యాదుల మేరకు శుక్రవారం కలెక్టర్ ఆదేశాల ప్రకారం తురుబాక గ్రామంలోని ఇసుక క్వారీని పరిశీలించారు. గోదావరిలోకి ఇతర వేరే వాహనాలులోనికి వెళ్లకుండా జేసీబీ సహాయంతో ట్రెంచ్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక రవాణా చేస్తూ వాహనాలు పట్టుబడితే సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.చంద్రశేఖర్, గనుల శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ జి.నిరంజన్, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, సర్వేయర్ సున్నం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: 2023 అక్టోబర్ 26 నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన వేతనాలను చెల్లించాలని కోరుతూ శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డైలీవేజ్ కార్మికులకు 7 నెలలు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు 18 నెలలు జీతాలు చెల్లించకుండా ప్రభుత్వం తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.బ్రహ్మాచారి, రాష్ట్ర అధ్యక్షులు టీకం ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, నాయకులు లక్ష్మణ్ నాయక్, హీరాలాల్, కౌసల్య, పాయం ముత్తయ్య, తిరుపతమ్మ, నాగమణి ముసలయ్య, రాజేష్, పాపారావు, జోడేలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధరణితో పేదల భూములు పెద్దలకు..



మాట్లాడుతున్న పాయం సత్యనారాయణ

చర్ల: బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో చట్టాలను పక్కన పెట్టి పేదల భూములను పెద్దలకు దారాదత్తం చేసిందని, ఆ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తానని హామీ ఇచ్చిందని వెంటనే రద్దుచేసి పాత రెవెన్యూ విధానాన్ని అమలు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సీ కొత్తూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 22న ములుగు జిల్లాలోని ఏటూరినాగారంలోని ఐటీడీఏ ఎదుట జరిగే ఆందోళనకు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఇర్పా ప్రకాశ్, తెల్లం సంతోష్, ఎస్ కార్తీక్, ఇర్పా అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు తప్పని నిరీక్షణ



బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

- సమయానికి బస్సులు రాకపోవడంతో కిక్కిరిసిన బస్టాండ్
- అధికారుల తీరుపై ఆగ్రహం

భద్రాచలంటౌన్: భద్రాచలంలో ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడంతో బస్టాండ్‌లోనే ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంక్రాంతి పండుగకు సొంత ఊళ్లకు వచ్చిన వారితో పాటు రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులతో భద్రాచలం బస్టాండ్ శుక్రవారం కిక్కిరిసిపోయింది. బస్టాండ్ ప్లాట్‌ఫామ్స్ మొత్తంగా ఖాళీగా దర్శనమివ్వడంతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సులు ఎప్పుడొస్తాయే తెలియక ఆందోళనకు గురై ఆర్టీసీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బస్సులు సమయానికి రాకపోవడంతో గంటల తరబడి వేచి చూసిన ప్రయాణికులు ప్రయివేట్ వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా, భద్రాచలం బస్టాండ్‌లో శుక్రవారం మధ్యాహ్నం తెలంగాణ బస్సులు ఒక్కటి లేకపోగా ఏపీకి చెందినవే నడిచాయి. బస్టాండ్‌లోకి వచ్చిన ఆగిన ప్రతీ బస్సును అందులోని వారు దిగకముందే బస్టాండ్‌లో వేచిచూస్తున్న ప్రయాణికులు ఎక్కుతుండడంతో కొంత గందరగోళం నెలకొంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రాకపోకలను పరిగణలోకి తీసుకొని బస్సులను సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం..

దమ్మపేట: వర్గీకరణ కోసం చేసే పోరాటాల్లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోరాడి, అంతిమంగా విజయంతో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు కోలికపోగు కాంతారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఏపూరి వెంకటేశ్వర రావు మాట్లాడారు. మాదిగల భవిష్యత్ కోసం జాతి అంతా ఏక తాటిపై నడిచి, ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటాలు చేస్తామన్నారు. కోలికపోగు వెంకటేశ్వరరావు, దాట్ల అశోక్, సీతారాములు, ముసలయ్య, వీరయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన

అశ్వాపురం: మండల కేంద్రంలో డ్రెయినేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎంపీపీ ముత్తినేని సుజాత శంకుస్థాపన చేశారు. మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే.ఖదీర్, పీఆర్ ఏఈ చక్రధరాచారి, కాంగ్రెస్ నాయకులు వలబోజు మురళీకృష్ణ, చుంచు ప్రవీణ్, ఎండీ.షఫీ, ఎండీ.రఫీ, అన్సారీ పాల్గొన్నారు.